అక్రమ పట్టాను రద్దు చేసిన రెవెన్యూ అధికారులు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్ 22: పందిల్ల శివారు లో సర్వే నంబర్ 805/3 లో అదే గ్రామానికి చెందిన కౌంజు కుమారస్వామి ఆధీనంలో ఉన్న 4. 20 ఎకరాల అక్రమ పట్టాను రద్దు చేసినట్లు రెవెన్యూ అధికారులు తెలిపారు. గ్రామ శివారు 805/3 లో గతంలో కాల్వశ్రీరాంపూర్ తహసీల్దార్‌గా పని చేసిన ఓ అధికారి కుమారస్వామి అనే వ్యక్తికి ఎలాంటి అనుమతి లేకుండా అసైన్డ్ కమిటి తీర్మానం లేకుండా 4. 20 ఎకరాల ప్రభుత్వ భూమిని అక్రమంగా పట్టా చేశారని మాజీ సర్పంచ్ దాసరి రమేశ్, గ్రామ వాసి చిలుముల పైడయ్య గత ఫిబ్రవరిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ అధికారులు గ్రామంలో మోకాపైకి వెళ్లి సర్వే చేశారు. ఇది ప్రభుత్వ భూమేనని నివేదిక సమర్పించారు. అక్రమ పట్టాను రద్దు చేసి ధరణి రికార్డుల నుంచి తొలగించినట్లు తహసీల్దార్ వకీల్ తెలిపారు. త్వరలో భూమిని జప్తు చేసి, బోర్డులు ఏర్పాటు చేస్తామని వివరించారు.

అనవసరంగా యాంటీ బయోటిక్స్ వాడొద్దు

పెద్దపల్లి, నవంబర్22: అనవసరంగా యాంటీ బయోటిక్ మందులను వాడొద్దని డీఎంహెచ్‌వో అన్న ప్రసన్న కుమారి సూచించారు. ప్రపంచ యాంటీ మైక్రోబియల్ నిరోధక వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టరేట్‌లో ఆర్ఎంపీ, పీఎంపీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. వ్యాధి నిరోధకత ఎలా ఏర్పడుతుందో వివరించారు. యాంటి బయాటిక్స్ ఎప్పుడు ఇవ్వాలి.. ఎప్పుడు ఇవ్వకూడనే విషయంపై ఆర్ఎంపీ, పీఎంపీలకు తెలిసి ఉండాలన్నారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు కేవీ సుధాకర్ రెడ్డి, శ్రీరాములు, ఆర్ఎంపీ, పీఎంపీల అసోసియేషన్ గౌరవ అధ్యక్షుడు అజీజ్, అధ్యక్షుడు శ్రీనివాస్ మూర్తి, జనరల్ సెక్రటరీ రవీందర్ రెడ్డి, కోశాధికారి టీ శంకర్, ప్రచార కార్యదర్శి శంకర్ పాల్గొన్నారు.

పత్తి క్వింటాలుకు రూ. 6912

పెద్దపల్లి, నవంబర్22: పెద్దపల్లి వ్యవసాయ మార్కెట్‌లో క్వింటాలు పత్తికి గరిష్ఠ ధర రూ. 6912 పలికింది. శుక్రవారం 132 మంది రైతులు తీసుకవచ్చిన 597 క్వింటాళ్ల పత్తిని వ్యాపారులు కొనుగోలు చేశారు. క్వింటాలుకు అత్యధికంగా రూ.6912, అత్యల్పంగా రూ. 5555 పలికిందని మార్కెట్ కార్యదర్శి తెలిపారు.

ప్రకటన

శ్రీ సద్ద సాయి కిరణ్ తండ్రి మల్లేష్, వయస్సు: 20 సం॥రాలు, వృత్తి: వ్యాపారం, నివాసము: ఇ.నెం. 2-91/9, పెంచికలపేట్ గ్రామము, మండలం: కమాన్‌పూర్, జిల్లా: పెద్దపల్లి, కోడ్ నెంబర్ 2008007 యందలి ఏ.సి.సి. షీట్స్ కప్పు గల ఇ.నెం.6-44, విస్తీర్ణము 654.90 చదరపు గజములు, సరియగు 547.57 చదరపు మీటర్లు గల స్థలములో 10 సం॥రాల క్రితం నిర్మించబడిన 1101.79 చదరపు అడుగుల ఏ.సి.సి. షీట్స్ కప్పు నిర్మాణం గల ఇల్లు మరియు 408.50 చదరపు అడుగుల ఏ.సి.సి షీట్స్ కప్పు షెడ్డు నిర్మాణం వెరసి మొత్తం 1510.29 చదరపు అడుగుల ఏ.సి.సి. షీట్స్ కప్పు నిర్మాణంతో గల గ్రామకంఠం యందలి ఇంటి ప్లాను జతపరిచిన ప్రకారము. **హద్దులు: తూర్పు:** గ్రామ పంచాయతీ రోడ్, **పడమర:** సి.హెచ్. శంకరమ్మ గారి ఇల్లు, **ఉత్తరం:** సి.సి.రోడ్, **దక్షిణం:** సాగంటి స్వామి మరియు ఇతరుల ఇంద్లు ఇట్టి యాజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నా క్లయింట్ శ్రీరామ్ ఫైనాన్స్ బ్రాంచి గోదావరిఖని గారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైయిన ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపనలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన 5 రోజులలోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.

సం/- పిన్నింటి అశోక్, అడ్వకేట్
వావిరాలపల్లి, కరీంనగర్, సెల్: 9849331558

నేడు, రేపు ప్రత్యేక ఓటరు నమోదు

ఓదెల, నవంబర్ 22: ఈ నెల 23,24 తేదీల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందని తహసీల్దార్ యాకన్న శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో 2025 జనవరి ఒకటో తేదీ వరకు 18 ఏళ్లు నిండుతున్న యువతీయువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని కోరారు. కార్డుల్లో తప్పొప్పులు ఉన్నా సరి చేసుకోవచ్చన్నారు. ఈ అవకాశాన్ని వయోజనులు వినియోగించుకోవాలన్నారు.

కమాన్‌పూర్, నవంబర్ 22: ఓటరు నమోదుకు రెండు రోజుల పాటు స్పెషల్ సమ్మరీ విజన్ ఏర్పాటు చేస్తున్నట్లు తహసీల్దార్ స్రవంతి తెలిపారు. శని, ఆదివారాల్లో రెండు రోజుల పాటు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

BUSINESS OFFER

★**సిబిల్ స్కోర్ పెంచబడును** ఇంటి పై లోన్ / ఓపెన్ ప్లాట్ లోన్ / బిజినెస్ లోన్/పర్సనల్ లోన్ సంప్రదించండి: పెద్దపల్లి సెల్: 9346756075
NTK-00000

CHANGE OF NAME

★I, **Shatraboina Raju** S/o.Bhoopathi (Old Name) H.No. 2-18/a/2, Kollamaddi, Srigadha, Gambhiraopet Mandal, Rajanna Sircilla Dist. My Name was Changed to **SHATRABOINA RAJAIAH S/o. BHOOPATHI** (New Name)
NTK-335463

WANTED

jobs Apply Now!

★**హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను,** పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338964-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 9182 777 571
9182 777 189

మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు కృషి

పెద్దపల్లి, నవంబర్22: మహిళలు పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు అధికారులు కృషి చేయాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో శుక్రవారం వీ-హబ్ ప్రతినిధులు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీతో కలిసి కలెక్టర్ సమావేశమయ్యారు. మహిళ సంఘాలు ఏర్పాటు చేసే కుటీర పరిశ్రమలు, వాటి ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించడం, లాభసాటి వ్యాపారానికి అవసరమైన శిక్షణ తదితర అంశాలపై చర్చించారు. వీ హబ్ సహకారాన్ని పూర్తిగా వినియోగించుకొని మహిళా సాధికారతకు అధికారులు కృషి చేయాలని సూచించారు. సమావేశంలో వీ హబ్ ప్రతినిధులు సీత, జహీద్ అక్తర్ షేక్, డీఆర్డీవో రవీందర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ వైద్య సేవలు

కార్పొరేట్ వైద్యశాలలకు ధీటుగా ప్రభుత్వ దవాఖానలో రోగులకు మెరుగైన సేవలు అందిస్తున్నామని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. నూతనంగా తయారు చేసిన పేషంట్స్ ఫైల్‌ను కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో శుక్రవారం విడుదల చేశారు. మాతా శిశు ఆరోగ్య కేంద్రం, జిల్లా దవాఖానలో ఇన్ పేషెంట్ల రిపోర్ట్స్, డిశ్చార్జ్ సమ్మరి భద్రపర్చేందుకు నూతనంగా ఫైల్స్ తయారు చేసినట్లు తెలిపారు. నాలుగు నెలల కాలంలో ప్రభుత్వ దవాఖానలో ప్రసవాల సంఖ్య, ఆర్థోపెడిక్ శస్త్ర చికిత్సలు, డెంటల్ శస్త్రచికిత్సలు, స్కానింగ్ సేవలు, చిన్న పిల్లల వైద్యం, ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ సేవలు, కంటి శస్త్ర చికిత్సలు, టీ హబ్ ద్వారా 56 రకాల రక్త పరీక్షలు, ఇతర వైద్య చికిత్సలు అధికంగా జరుగుతున్నాయని తెలిపారు. మరింత మెరుగైన చికిత్స అందించే దిశగా పటిష్ట చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. డీసీహెచ్ఎస్ డాక్టర్ కే శ్రీధర్, వైద్యులు మండల వాసు దేవరెడ్డి, స్రవంతి, భార్గవి పాల్గొన్నారు.

రామగిరి : కొనుగోలు కేంద్రంలో వివరాలు తెలుసుకుంటున్న కలెక్టర్

రూ. 15 లక్షలతో కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు

జిల్లా దవాఖానలో రూ.15 లక్షలతో కంటి ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేశామని కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. శుక్రవారం కంటి శస్త్ర చికిత్సలను ప్రారంభించామని తెలిపారు. నేత్ర వైద్యులు సబీహా, సింధూర మొదటి రోజు నాలుగు కంటి శస్త్ర చికిత్సలు చేశారని పేర్కొన్నారు.

ట్రాక్టర్‌కు రూ .25 వేలు, టిప్పర్‌కు రూ. లక్ష జరిమానా

జిల్లాలో ఇసుక అక్రమంగా తరలిస్తే ట్రాక్టర్‌కు రూ. 25 వేలు, టిప్పర్‌కు రూ. 1 లక్ష జరిమానా విధిస్తామని కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 -25లో ఇప్పటి వరకు ఇసుక అక్రమంగా తరలిస్తున్న 86 ట్రాక్టర్లు, 63 టిప్పర్లను పట్టుకొని కేసులు నమోదు చేశామని, వారి నుంచి రూ. 25,99,790 జరిమానా వసూలు చేసినట్లు వెల్లడించారు. ఆన్‌లైన్‌లో సాండ్ ట్యాక్సీ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవాలని, బుక్ చేసుకున్న 24 గంటల్లో ఇసుక డెలివరీ చేస్తామని తెలిపారు.

సకాలంలో ధాన్యం డబ్బులు అందేలా చర్యలు

రామగిరి, నవంబర్ 22: రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి సంబంధించి డబ్బులు సకాలంలో రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను శుక్రవారం తనిఖీ చేశారు. కల్వచర్లలో ధాన్యం కొనుగోలు రిజిస్టర్‌ను పరిశీలించారు. కొనుగోలు కేంద్రంలో రైతుల ధాన్యం 24 గంటల వ్యవధిలో ట్రక్ షీట్ జనరేట్ చేయాలన్నారు. ఈ తనిఖీలో తాసీల్దార్ రామచందర్ రావు, ఏడీఎం అంజలి అధికారులున్నారు.

మంథని రూరల్,నవంబర్22: ఎక్లాస్‌పూర్ ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. కేంద్రానికి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకునారు.ఆయన వెంట మంథని ఏడీఏ అంజలి , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ముత్తారం, నవంబర్ 22: మండలంలోని మచ్చుపేట, మైదం బండ, కేశనపల్లిలోని కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ వేణు సందర్శించారు. ఇక్కడ నాయబ్ తహసీల్దార్ షఫీ, ఆర్ఐలు శ్రీధర్, రాజ బాబు, సీనియర్ అసిస్టెంట్ భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేకతతో ప్రభుత్వానికి ఎదురుగాలి

గోదావరిఖని, నవంబర్ 22: అధికారంలోకి వచ్చిన అనతికాలంలోనే కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల నుంచి వ్యతిరేకత ఎదురవుతున్నదని డిప్యూటీ మేయర్ అభిషేక్‌రావు ఆరోపించారు. గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. గోదావరిఖనిలో కూల్చివేతలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం తప్ప నియోజకవర్గంలో ప్రజా సమస్యలను పట్టించుకున్న దాఖలాలు ఖాలు ఇప్పటివరకు లేవని ఆరోపించారు. చిరువ్యాపారుల దుకాణాలను కూల్చివేయడంతో వారికి జీవనోపాధి లేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు స్థానిక కార్మికునిగా రామగుండం అభివృద్ధికి తపించే మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌పై కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు మాట్లాడటం తగదన్నారు. ఇక్కడ కార్పొరేటర్లు బాదె అంజలి, కల్వచర్ల కృష్ణవేణి, గాదం విజయం, మాజీ జడ్పీటీసీ ఆముల నారాయణ, నాయకులు నారదాయణదాసు మారుతి, గోపు ఐలయ్య యాదవ్, తోకల రమేశ్, అచ్చెవేణు, నూతి తిరుపతి, మెతుకు దేవరాజ్, యాసర్ల తిమోతి ఉన్నారు.

మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

26న నిరసన ప్రదర్శన

అంతర్గాం, నవంబర్ 22: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా, కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై ఈనెల 26న నిరసన ప్రదర్శనలు చేపట్టనున్నట్లు ఐఎఫ్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణ తెలిపారు. అంతర్గాంలోని యూనియన్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధాని మోడీ పదేండ్ల పాలనలో ఎన్నో వాగ్దానాలు విస్మరించి అన్నదాత రైతన్నకు సంపద సృష్టికర్త కార్మిక వర్గంకు మరణశాసనం లిఖించాడన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించలేదు కానీ, నిత్యవసర సరుకుల ధరలను విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం మోపాడన్నారు. సమావేశంలో నాయకులు ఇ.నరేశ్, రవికుమార్, మేరుగు చంద్రయ్య, రాజకొంరయ్య, ఆనంద్, సమ్మెట తిరుపతి, శంకర్, నర్సయ్య పాల్గొన్నారు.

నిరసన తెలుపుతున్న కాంట్రాక్ట్ కార్మికులు

కేశోరాంలో కాంట్రాక్ట్ కార్మికుల సమ్మె

పాలకుర్తి, నవంబర్22: బసంత్‌నగర్ కేశోరాం సిమెంట్ కర్మాగారంలో పనిచేస్తున్న 900 మంది కాంట్రాక్టు కార్మికులకు దీపావళి బోనస్ చెల్లింపులో యాజమాన్యం వైఖరిని నిరసిస్తూ సోమవారం నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్లు యూనియన్ అధ్యక్షుడు, బీఆర్ఎస్ నాయకుడు కౌశికహరి తెలిపారు. 15 రోజులుగా యాజమాన్యంతో చర్చలు జరిపినా స్పందన లేదన్నారు. కార్మిక కుటుంబాల సంక్షేమం కోసం ఏటా యాజమాన్యం చెల్లించే దీపావళి బోనస్ ఈ ఏడాది చెల్లించకపోవడాన్ని నిరసిస్తు సోమవారం నుంచి ప్రతి కాంట్రాక్టు కార్మికుడు సమ్మెలో పాల్గొనాలని కోరారు. శుక్రవారం కర్మాగారం ఆవరణలో నల్లబ్యాడ్జీలతో రెండు గంటల పాటు ప్రధాన ద్వారం ఎదుట బైఠాయించారు. కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి మాదాసు శ్రీనివాస్, ముఖ్యసలహాదారుడు బత్తిని సతీష్‌గౌడ్, కార్మికనాయలు సంపత్, దాడిబాపు, బైరి రామకృష్ణ మల్కునూరిశ్రీధర్, కుర్రమల్లయ్య, సాదిక్‌పాష, కొప్పల మల్లేష్, ప్రసాద్, కొమురయ్య, కొమ్ముశ్రీనివాస్, అంజయ్యలతోపాటు పలువురు కార్మికులు పాల్గొన్నారు.

ఎన్విరాన్‌మెంట్ అధికారులకు శిక్షణ

గోదావరిఖని, నవంబర్ 22: రామగుండం రీజియన్ 1,2,3 భూపాలపల్లి ఏరియాల మైన్ ఎన్విరాన్‌మెంట్ అధికారులకు, ఏరియాల మైన్ సర్వేయర్లకు ఆర్జీ-1 జీఎం కార్యాలయంలో మినిస్ట్రీ ఆఫ్ కోల్ మైన్ క్లోజర్ పోర్టల్ వినియోగంపై శుక్రవారం శిక్షణ ఇచ్చారు. ఎస్‌వోటు జీఎం గోపాల్‌సింగ్ ప్రారంభించారు. కార్పొరేట్ కొత్తగూడెంకు చెందిన ఎన్విరాన్‌మెంట్ విభాగం అడిషనల్ మేనేజర్ వీ తిరుపతి, కార్పొరేట్ ప్రాజెక్టు ప్లానింగ్ విభాగం అడిషనల్ మేనేజర్ ఎం రవీంద్రనాథ్ పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఇక్కడ ఏరియాల మైన్ సర్వేయర్లు ఆంజనేయప్రసాద్, సర్వే అధికారి ప్రభాకర్ ఉన్నారు.

చెకుముకి సంబురాల్లో 'విశ్వభారతి' ప్రతిభ

ప్రతిభ చూపిన విద్యార్థులతో చైర్మన్

జ్యోతినగర్, నవంబర్ 22: జన విజ్ఞాన వేదిక, చెకుముకి కన్వీనర్ గద్దె శ్రీనివాస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన చెకుముకి ఉమ్మడి రామగుండం మండలస్థాయి పోటీల్లో విశ్వభారతి పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. జనగామ మేఘన, వీ చరణ్, జే వెంకట నారాయణరావు మండల టాపర్లుగా నిలిచినట్లు విద్యాసంస్థల చైర్మన్ బందారపు యాదగిరిగౌడ్ పేర్కొన్నారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎస్ ఏలిజయూ, అభిరామ్, పీ సాత్విక కూడా ప్రతిభచూపారు.

జీపీ సిబ్బందికి ఉన్ని దుస్తుల వితరణ

ఓదెల, నవంబర్ 22: కొలనూర్ జీపీ సిబ్బందికి యాదవ సంఘం నాయకుడు కన్నెబోయిన ఓదెలు యాదవ్ శుక్రవారం ఉన్ని దుస్తులు పంపిణీ చేశారు. ఇక్కడ మాజీ ఉపసర్పంచ్ పాకాల సంపత్‌రెడ్డి, నాయకులు జంగం కొమురయ్య, కలకొండ చినరాజిరెడ్డి, రమేశ్ పాల్గొన్నారు.

సాసైటీ అక్రమాలపై హైకోర్టును ఆశ్రయించిన ముదిరాజ్‌లు

కాల్వశ్రీరాంపూర్, నవంబర్22: పందిల్ల మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి సంబంధించిన నిధుల విషయంలో జరిగిన అవకతవకలపై హైకోర్టులో ఫిర్యాదు చేసినట్లు అదే గ్రామానికి చెందిన ముదిరాజ్ కులస్తులు కందుల రాజేశం, కందుల స్వామి, పోతరవేన మల్లేశ్, పోతరవేన స్వామి తెలిపారు. ముదిరాజ్ సొసైటీలో నిధుల విషయంలో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందన లేకపోవడంలో హైకోర్టుకు వెళ్లినట్లు తెలిపారు. నిధుల విషయమై పూర్తి ఆధారాలతో నివేదిక ఇవ్వాలని సంబంధిత జిల్లా అధికారులకు హైకోర్టు నోటీసు జారీ చేసినట్లు పేర్కొన్నారు.

ఖాళీల భర్తీకి రాత పరీక్ష

రామగిరి, నవంబర్ 22: ఆర్జీ-3, ఏపీఏ ఏరియాలో ఖాళీగా ఉన్న 2 సర్వే మజ్దూర్, 4 డంప్‌మెన్, ట్రిప్‌మెన్, 4 ఆఫీస్ అటెండెంట్ పోస్టుల భర్తీకి సెక్యూరిటీ విభాగం రీడింగ్ హాలులో అంతర్గత అభ్యర్థులకు శుక్రవారం రాత పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలకు మొత్తం 18 మంది అభ్యర్థులు హాజరయ్యారు. పరీక్షా కేంద్రాన్ని ఆర్జీ-3 జీఎం సుధాకర్ రావు పర్యవేక్షించారు.

సభ్యత్వ నమోదు

రామగిరి, నవంబర్ 22: లయన్స్ క్లబ్ ఆఫ్ సెంటినరీకాలనీ ఆధ్వర్యంలో 2024-25కు గాను రీజినల్ చైర్‌పర్సన్ సంపత్ రావు, జోన్ చైర్‌పర్సన్ రాజేందర్ ఆధ్వర్యంలో చర్చించారు. అనంతరం సభ్యత్వ నమోదు చేపట్టారు. కార్యక్రమం లో క్లబ్ అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్, కార్యదర్శి కేశవరెడ్డి, డైరెక్టర్లు గంట వెంకటరమణా రెడ్డి, డాక్టర్ శరణ్య, మారుతి, సూర సమ్మయ్య పాల్గొన్నారు.

బొగ్గు నాణ్యతపై డైరెక్టర్ల సమీక్ష

గోదావరిఖని, నవంబర్ 22: బొగ్గు నాణ్యతపై శుక్ర వారం సింగరేణి సీఎండీ బలరాం, డైరెక్టర్లు వెంకటే శ్వర్‌రెడ్డి, డీ సత్యనారాయణరావు వీడియో కాన్ఫ రెన్స్ ద్వారా అన్ని ఏరియాల జీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. క్వాలిటీ జీఎంలు ఈ ఆర్థిక సంవత్సరం నిర్ధారించిన బొగ్గు ఉత్పత్తి ఉత్పాదకతా లక్ష్యాలను సాధించాలన్నారు. బొగ్గు కొనుగోలు దారులకు నాణ్యత విషయంలో రాజీపడ కూడ దని తెలిపారు. ఈ వీడియో కాన్ఫ రెన్స్‌లో ఆర్జీ-1 క్వాలిటీ జీఎం రవికుమార్, రామ గుండం రీజియన్ క్వాలిటీ జీఎం బైద్య, ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, ఓసీ ప్రాజెక్టు అధికారి చంద్రశేఖర్, క్వాలిటీ డీజీఎం సాయి ప్రసాద్, దాసరి శ్రీనివాస్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

స్క్రాప్ యార్డు పరిశీలన

గోదావరిఖని, నవంబర్ 22: ఓసీపీ 5 ఏరియాలోని స్క్రాప్ యార్డును సింగరేణి సెక్యూరిటీ జీఎం సీహెచ్ లక్ష్మీనారాయణ పరిశీలించారు. ఏరియా స్క్రాప్ యార్డు వద్ద ఉన్న స్క్రాప్, కేబుల్‌ను పరిశీలించారు. కాంపౌండ్ వాల్‌పై ఫెన్సింగ్ వేయాలని సూచించారు. అంతకుముందు జీఎంను ఆర్జీ-1 కార్యాలయంలో ఎస్ఓటు జీఎం గోపాల్‌సింగ్, ఇతర అధికారులు సన్మానించారు. ఇక్కడ పర్సనల్ మేనేజర్లు కిరణ్ బాబు, రవీందర్‌రెడ్డి, ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్, సీనియర్ పీవో శ్రావణ్‌కుమార్, ఎస్అండ్ పీసీ సీనియర్ సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి, ఐటీ అధికారి రాజేశ్, ఉమేశ్, అక్బర్ అలీ, జమదార్, సంక రాజేశ్, తిరుపతి, రాధాకృష్ణ తదితరులు ఉన్నారు.

ఆర్ఐగా బాధ్యతల స్వీకరణ

కమాన్‌పూర్, నవంబర్ 22: రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా రాజకట్ల స్రవంతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ పని చేసిన గౌతమ్ జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో స్రవంతిని బదిలీ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. రామగిరి మండలంలో పని చేస్తున్న ఆర్ఐ నిహారిక జిల్లా కలెక్టరేట్‌కు బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

రోడ్డుకు రెండు వైపులా ఆరబోసిన వడ్లు

రోడ్డుపైనే ధాన్యం కుప్పలు

ముత్తారం, నవంబర్ 22: మండలంలోని మైదం బండలలో ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద రహదారికి ఇరువైపులా రైతులు ధాన్యాన్ని ఆరబోశారు. దీంతో రాకపోకల సమయంలో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఇరువైపులా ఒకేసారి భారీ వాహనం వస్తే మరింత ఇబ్బందిగా మారుతున్నది. రోడ్డుపై ఆరబోసిన ధాన్యం కారణంగా రాత్రి వేళల్లో రోడ్డుపై మరిన్ని ప్రమాదాలు జరిగేందుకు ఆస్కారం ఎక్కువగా ఉందని ప్రయాణికులు ఆందోళన చెందుతున్నారు. కానీ కొనుగోలు కేంద్రంలో సరిపడా స్థలం లేకపోవడంతో తప్పని పరిస్థితిలో రహదారిపై వరి దాన్యం పోయడం జరిగుతుందని రైతులు వాపోయారు. ప్రమాదాలు సంభవించక ముందే అధికారులు స్పందించి కొనుగోలు కేంద్రానికి స్థలం కేటాయించి ధాన్యం రోడ్డుపై ఆరబోయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

27న లాభాల్లో వాటా, బోనస్

గోదావరిఖని, నవంబర్ 22: సింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో రిటైర్డు కార్మికులు, ఉద్యోగులకు ఈ నెల 27న లాభాల్లో వాటా, దీపావళి బోనస్ చెల్లింపునకు యాజమాన్యం అంగీకరించినట్లు గుర్తింపు సంఘం ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్‌కుమార్ ప్రకటనలో పేర్కొన్నారు. రిటైర్డు కార్మికుల విజ్ఞాప్తి మేరకు యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకుందని, 33శాతం లాభాల్లో వాటా, దీపావళి బోనస్‌ను వారి బ్యాంకు ఖాతాలో జమ చేయనున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను కలిసిన ఉష

ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు పూలమొక్క అందజేస్తున్న దాసరి ఉష

పెద్దపల్లి, నవంబర్ 22: ఎమ్మెల్సీ కల్వకుంట్లను కవితను హైదరాబాద్‌లో బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పూల మొక్క అందించారు. ఇక్కడ పలువురు మహిళా నాయకులు ఉన్నారు.

వధూవరుల ఔదార్యం..

- పాఠశాలకు రూ.50 వేల వితరణ

హెచ్ఎంకు చెక్కు అందజేస్తున్న వధూవరులు

సుల్తానాబాద్, నవంబర్ 22 : వధూవరులు రిసెప్షన్‌లో తమ ఔదార్యాన్ని చాటుకున్నారు. ప్రభుత్వ పాఠశాలకు రూ. 50వేలు వితరణ చేశారు. పట్టణానికి చెందిన ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్ బూడిద అంజలి- స్వామి దంపతుల కుమారుడి వివాహ రిసెప్షన్ గురువారం రాత్రి జరిగింది. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలలో వాటర్ కూలర్ల ఏర్పాటు కోసం హెచ్ఎం శారదకు రూ. 50 వేల విలువైన చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా వధూవరులను పలువురు అభినందించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అయిల రమేశ్, బిరుదు కృష్ణ, మాదర బోయిన ప్రసాద్, ముస్తాఫా, తిరుపతి, సామల హరికృష్ణ, సాహెబ్ షరీఫ్, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఉన్నారు.

గురుకుల విద్యాలయం తనిఖీ

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న డీపీవో వీరబుచ్చయ్య

ధర్మారం ,నవంబర్ 22: నంది మేడారం తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల విద్యాలయాన్ని డీపీవో వీరబుచ్చయ్య శుక్రవారం తనిఖీ చేశారు. డైనింగ్ హాల్, వంట సామగ్రి నిల్వ ప్రాంతాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు. అనంతరం మండల కేంద్రంలో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ వివరాల నమోదు ప్రక్రియను పరిశీలించారు. కార్యక్రమంలో విద్యాలయ ప్రిన్సిపల్ యుగేందర్ లక్ష్మి, ఎంపీడీవో ఐనాల ప్రవీణ్ కుమార్, ఎంపీవో కే రమేష్ , స్థానిక పంచాయతీ కార్యదర్శి ప్రత్యూష తదితరులు పాల్గొన్నారు.

కేడీస